## క్లుప్తంగా

### బీఈడీ ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు

యర్రగొండపాలెం: స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బీఈడీ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో సత్తాచాటారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీధర్‌నాయుడు శనివారం తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న 8 మంది విద్యార్థులు బి.సాయిమనోజ్ (96), టి.కిరణ్ (115), జి.గాయత్రి (186), ఎ.కృష్ణవేణి (320), వి.వెంకటలక్ష్మి (559), అంజినాయక్ (924), ఇ.షాలెంరాజు (1483), జి.శ్రీను (1559) ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

### పరిపాలనాధికారిగా హనుమంతరావు

ముండ్లమూరు: మండల పరిషత్ పరిపాలనాధికారిగా ఎస్‌వీఎల్ హనుమంతరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రామాంజనేయులు పదోన్నతిపై జె. పంగులూరుకు వెళ్లారు.

### రాయితీ విత్తనాలు సిద్ధం

దొనకొండ: గ్రామాల్లోని రైతులకు రాయితీపై ఒడ్లు, జనుములు, జీలుగలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. కావాల్సిన రైతులు తమ ఆర్‌బీకేల్లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కురిచేడు: కొబ్బరి మొక్కలు గట్ల వెంట నాటుకునేందుకు కావాల్సిన రైతులకు రాయితీపై అందజేస్తున్నట్లు హార్టికల్చర్ అధికారి సంధ్య తెలిపారు. సబ్సిడీ పోను ఒక్కో మొక్కకు రూ. 45 చెల్లించాలని, 10 ఎకరాలకు మొక్కలు తీసుకోవచ్చన్నారు. కావాల్సిన రైతులు పూర్తి వివరాలకు రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

### బాల్య వివాహాలతో ఇబ్బందులు

ముండ్లమూరు: గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు అంగన్‌వాడీ, పంచాయతీ, మహిళా సంరక్షణ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీఓ కె. కుసుమ కుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎదుగుదల లేని చిన్నారులను గుర్తించి వారిని దత్తత తీసుకోవాలన్నారు. వారి ఎదుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. గ్రామంలో వివాహం జరుగుతుంటే వారి వివరాలు సేకరించి వారికి తగిన వయసు ఉందా లేదా పరిశీలించాలన్నారు. సూపర్‌వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

### విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

పెద్దదోర్నాల: మండల పరిధిలోని రామచంద్రకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎఫర్ట్, పీజీఎస్‌ఎఫ్ ఆర్థిక సహాయంలో బాలికలకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మస్తాన్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లేందుకు కటకానిపల్లె, చింతల అగ్రహారానికి చెందిన బాలికలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి సైకిళ్లు అందజేసిన ఎఫర్ట్ సంస్థ దాతృత్వం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహంతనాయక్, ఎఫర్ట్ సంస్థ చైర్మన్ జె.మోహనరావు, అనురాధ, సర్పంచ్ డి.యోహాన్, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొని 25 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు.

### విద్యుత్‌శాఖ అధికారుల దాడులు

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ కనెక్షన్‌దారులపై కొరడా ఝుళిపించారు. ఆపరేషన్ టీం, డీపీఈ టీంలుగా ఏర్పడి 35 ప్రాంతాల్లో దాడులు చేశారు. 1220 సర్వీసులు తనిఖీలు చేశారు. వాటిలో 65 సర్వీసులు అక్రమ సర్వీసులుగా గుర్తించారు. ఈ దాడుల్లో డీఈ నాగేశ్వరరావు, డీపీ డీఈ, హేమంత్, ఏడీ శీనానాయక్, ఏఈ, నాగేంద్రరెడ్డి మార్కాపురం డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

### తిమ్మాపురం ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆలయ నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: మండలంలోని తిమ్మాపురంలో గల దేవాలయ సముదాయ ప్రాంగణంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని, ఆంజనేయస్వామి, అష్టోత్తర శతశివ లింగాలను, నాగదేవతలు, గణపతి, నవగ్రహ వంటి దేవతామూర్తుల వద్ద ఎమ్మెల్యే పూజలు చేశారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కోటా నరసింహులు, గ్రామ మాజీ సర్పంచి కోటా రమేష్ పాల్గొన్నారు.

## వలంటీర్లకు వందనం

సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి దరఖాస్తు చేయించడం, ఆపద సమయాల్లో అండగా నిలవడం, ఒకటో తేదీ తెల్లవారుజామునే అవ్వాతాతల తలుపుతట్టి పింఛను డబ్బు చేతికందించి వారి ఆశీస్సులు పొందడం.. ఇదీ వలంటీర్ల పని. వాస్తవానికి వలంటీర్లు చేస్తున్నది పనికాదు సమాజసేవ. కేవలం రూ.5 వేల గౌరవ వేతనం తీసుకుంటున్న వలంటీర్లు కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు అండగా నిలిచి మన్ననలు పొందారు.

**కరోనా కాలంలో కష్టాలు తీర్చాడు**

మార్కాపురం టౌన్: నా పేరు మరియమ్మ. నేను 9వ సచివాలయం పరిధిలోని బిలాల్ మసీదు ప్రాంతంలో నివాసముంటున్నా. కరోనా కాలంలో బయటకు రాకుండా ఇంట్లోనే ఉన్నపుడు మా వలంటీరు ఎం. అరుణ్ కుమార్ నాకు సరుకులిచ్చాడు. అప్పుడు లాక్ డౌన్ కావడంతో బయటకు వెళ్లలేక, వెళ్లినా ఏయే వస్తువులు ఎక్కడ దొరుకుతాయో అర్థమయ్యేది కాదు. అలాంటి సమయంలో ఇంటి వద్దకు వలంటీరు అరుణ్‌కుమార్ వచ్చేవాడు. అతని ద్వారా నా జీవనం కోసం నిత్యావసర వస్తువులను తెమ్మని చెప్పేదాన్ని. వలంటీరు కోప్పడకుండా తనకు అవసరమైన వస్తువులను తీసుకుని నాకు అందజేసేవాడు.



మరియమ్మకు సరుకులు అందిస్తున్న వలంటీర్

## సురక్ష సేవల్లో మార్కాపురం సచివాలయం ఫస్ట్



సిబ్బందిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి

మార్కాపురం: జగనన్న సురక్ష సేవలను ప్రజలకు అందించడంలో జిల్లాలో మార్కాపురంలోని 13వ సచివాలయం ప్రథమ స్థానంలో నిలిచింది. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, సచివాలయ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. 1521 అర్జీలు రాగా 1455 అర్జీలను పరిష్కరించి సర్టిఫికెట్లను అందించారు. మిగిలిన 66 అర్జీలను కూడా త్వరలో పరిష్కరిస్తామని సచివాలయ అడ్మిన్ నరసింహారెడ్డి, కౌన్సిలర్ దూదేకుల ప్రసాదు తెలిపారు. సిబ్బందిని ఎమ్మెల్యేతో పాటు చైర్మన్ బాల మురళీ కృష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు రామలక్ష్మమ్మ, నగేష్, వార్డు ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్, కేవీఆర్, డీవీఆర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా ఘటాభిషేకం



శాకంబరి అలంకారంలో పార్వతీదేవి



త్రిపురాంతకం పార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు

త్రిపురాంతకం: పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయంలో శనిత్రయోదశి సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఘటాభిషేకాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. త్రిపురాంతకం పార్వతి సమేత త్రిపురాంకతేశ్వర స్వామి వారి ఆలయాలకు శనిత్రయోదశిని పురస్కరించుకుని పెద్దసంఖ్యలో భక్తులు వచ్చారు. త్రిపురాంతకేశ్వరస్వామికి ఘటాభిషేకాన్ని, పార్వతి అమ్మవారిని ప్రత్యేకంగా శాకంబరి అలంకారంలో ప్రత్యేక పూజలు చేశారు. మహన్యాస పూర్వక రుద్రాభిషేకంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్చకుడు విశ్వనారాయణశాస్త్రి భక్తులచే పూజలు జరిపించారు. ఆలయాల ఈఓ చెన్నకేశవరెడ్డి ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ పద్మజ మల్లికార్జున్, సభ్యులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కన్నుల పండువగా శాంతి కల్యాణం**

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి శాంతి కల్యాణం అర్చకులు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అలాగే రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయం మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలంకరణలో ఉభయ దేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈవో జి.శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి. కేశవరావు, ధర్మకర్తలు, గౌరవాధ్యక్షులు రామడుగు కోటేశ్వరరావు, కోశాధికారి పెరుమాళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి రామడుగు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



త్రిపురాంతకేశ్వరస్వామికి మహన్యాసం చేస్తున్న పండితులు



త్రిపురాంతకంలో స్వామివారికి ఘటాభిషేకం

## ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు సీట్లు



శేఖర్‌రెడ్డి



రోషిణి



కేశవి



మహేంద్ర

బేస్తవారిపేట: మండలంలోని పందిళ్లపల్లె, బేస్తవారిపేట జెడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. పందిళ్లపల్లె జెడ్పీ హైస్కూల్‌లో సాల్వ వెంకట మహేంద్ర, బేస్తవారిపేట జెడ్పీ బాలికల హైస్కూల్‌లో పి. రోషిణి, కె. కేశవి సీటు సాధించారు. హెచ్‌ఎంలు పద్మ, కర్నాటి తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలోని సిద్దార్ధ హైస్కూల్‌కు చెందిన బి.శేఖర్‌రెడ్డి ఒంగోలు ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీటు సాధించినట్లుగా డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. విద్యార్థినిని ఆ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

నిబంధనలు పాటించని

## నర్సరీలపై చర్యలు

మార్కాపురం టౌన్: నిబంధనలు పాటించని నర్సరీలపై చర్యలు తీసుకుంటామని మార్కాపురం ఉద్యానవన శాఖాధికారి డి. రమేష్ చెప్పారు. శనివారం నికరంపల్లి, వేములకోట, చింతకుంట్ల, కొనకనమిట్ల మండలంలోని ఎదురాళ్లపాడు, కొత్తపల్లి గ్రామాల్లో 14 నర్సరీలను తనిఖీ చేశారు. ఆరోగ్యవంతమైన నారును మాత్రమే రైతులకు అందించాలని నిర్వాహకులు తెలిపారు. నర్సరీ నిర్వాహకులు కూడా వారు కొనుగోలు చేసిన విత్తనం కంపెనీ పేరు, రకం, సీడ్ టెస్ట్ సర్టిఫికెట్, లాట్ నంబరు, ఎక్కడ కొనుగోలు చేశారో వివరాలు రికార్డులో నమోదు చేయాలన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న రమేష్

## విద్యాదీవెనలో జాప్యం తగదు



మాట్లాడుతున్న లక్ష్మానాయక్

దర్శి: పేద విద్యార్థులకు సరైన సమయంలో విద్యాదీవెన అందించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. లక్ష్మానాయక్ సూచించారు. స్థానిక గౌతమి కళాశాలలో నియోజకవర్గంలోని సంక్షేమం, విద్యా సహాయకులతో సమావేశం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యా సహాయకుల లాగిన్‌లో వివిధ దశల్లో ఉన్న జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన మొదటి విడత ఫీజు తల్లిదండ్రులతో కాలేజీ వారికి చెల్లించేందుకు సహకరించాలన్నారు. ఎస్సీ విద్యార్థులకు ఈకేవైసీ చేయించాలని సూచించారు. బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయించాలన్నారు. తల్లుల ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయించడంపై అవగాహన కల్పించారు. సంక్షేమం, విద్యా సహాయకులు, వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శి లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరిత గతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమాధికారి షేక్ రబియా బేగం, వార్డెన్ రామకృష్ణారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## మస్తాన్ స్వామి కొండ వద్ద ఎమ్మెల్యే ప్రార్థనలు



మస్తాన్‌స్వామి కొండ వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

కంభం: రావిపాడు రోడ్డులోని మస్తాన్‌స్వామి కొండ వద్ద శనివారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు ప్రార్థనలు నిర్వహించారు. మస్తాన్ స్వామి దర్గా వద్ద నాయకులతో కలసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా పాల్గొన్నారు.

### వాహనాలు తనిఖీ

పుల్లలచెరువు: మండల కేంద్రంలో పుల్లలచెరువు ఎస్సై శ్రీహరి శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లకు తప్పదని హెచ్చరించారు.

**కిమ్స్ పారామెడికల్ స్కూల్**
KIMS HOSPITALS
(Recognised by Govt. of A.P. & Director of Medical Education)
అప్లికేషన్లకు చివరి తేది: 24-07-2023
పారామెడికల్ కోర్సులకు
2023-2024 బ్యాచ్ అడ్మిషన్లు జరుగుచున్నవి
పారామెడికల్ కోర్సులు
Limited Seats... Enroll Now!!
• డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్ కోర్స్
• డిప్లొమా ఇన్ రెస్పిరేటరీ థెరపీ
• డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ
• డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ
• డిప్లొమా ఇన్ ఆప్తోమెట్రీ టెక్నీషియన్ కోర్స్
• డిప్లొమా ఇన్ కార్డియాలజీ టెక్నీషియన్
• డిప్లొమా ఇన్ క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్
• డిప్లొమా ఇన్ ఆడియోమెట్రీ టెక్నీషియన్ కోర్స్
• ఇంటర్ Bi.P.C., M.P.C మరియు ఇతర గ్రూపులు, పాసైన విద్యార్థులు చేరవచ్చును.
• ప్రతి కోర్సు కాల వ్యవధి 2 సం.లు మాత్రమే.
• అర్హులైన S.C / S.T / B.C విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు.
మరిన్ని వివరములకు సంప్రదించండి
92464 83425 / 9494941419 / 82474 47365
Email: ong.paramedical@kimshospitals.com

### ఓటు హక్కు ముఖ్యం



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రామసుబ్బయ్య

గిద్దలూరు రూరల్: మండలంలో 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ సుబ్బయ్య అన్నారు. పట్టణంలోని సీతారామస్వామి కల్యాణ మండపంలో బీఎల్‌ఓలకు, సూపర్‌వైజర్లకు స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. బీఎల్‌ఓలు ఎన్నికల నిబంధనలు, నియమాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. తహసీల్దార్లు డి.సీతారామయ్య, వరకుమార్, ఉమారాణి, కమిషనర్ వై.రామక్రిష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్‌ఐలు, వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్ వరుస తనిఖీలు



రికార్డులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ సేదు మాధవన్, సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి

మార్కాపురం: స్థానిక జిల్లా వైద్యశాలను శనివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో సబ్‌కలెక్టర్ సేదు మాధవన్ ఆకస్మిక తనిఖీ చేశారు. గత గురువారం తనిఖీ చేసిన ఆయన రెండు రోజుల వ్యవధిలోనే మళ్లీ తనిఖీ చేయడం చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా ఓపీ విభాగంలో రిజిస్టర్లను, డాక్టర్స్ హాజరు పట్టీలను పరిశీలించారు. డాక్టర్లు ఎవరున్నారు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా, ఎంతమంది బయటకు వెళ్లారు అనే అంశాలపై ఆరా తీశారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.

### ఇస్రోకు జేజేలు



ఇస్రో ఆకారంలో విద్యార్థులు

తర్లుపాడు: చంద్రయాన్-3లో భాగంగా ఇస్రో ప్రయోగించిన రాకెట్ రోవర్‌ను వీడి భూకక్ష్యలో విజయవంతంగా ప్రవేశించిన సందర్భంగా శాస్త్రవేత్తలకు తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఇస్రో ఆకారంలో మానవ హారంగా కూర్చుని జయహో ఇస్రో అంటూ నినదించారు. భవిష్యత్తులో జరిగే పరిశోధనలు, చంద్రునిపై మానవ సహిత యాత్రలు సఫలం కావాలని హెచ్‌ఎం సుధాకర్ ఆకాంక్షించారు. సీఆర్‌ఎంటీ ప్రభాకర్ పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు



సంఘటనా స్థలంలో పడి ఉన్న క్షతగాత్రుడు

కంభం: ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అర్ధవీడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన వసంతరాయుడు శుక్రవారం రాత్రి కంభం నుండి కాకర్లకు వెళ్తున్న సమయంలో నాగులవరం రైల్వే గేటు వద్ద అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## భూముల రీసర్వే వేగవంతం చేయండి



రీసర్వేపై సమావేశంలో మాట్లాడుతున్న డీటీ స్రవంతి

ముండ్లమూరు: గ్రామాల్లో జరుగుతున్న రెండో విడత భూముల రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రీసర్వే డీటీ అద్దంకి శ్రవంతి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రీసర్వేపై వీఆర్వోలు, సర్వేయర్లతో మాట్లాడారు. రెండో విడతలో బసవాపురం, అవశనవారిపాలెం, కొమ్మవరం, శింగనపాలెం, భట్లపల్లిలో జరుగుతుందన్నారు. ఆగస్టు మొదటి వారంలో సర్వే పూర్తయ్యేలా చూడాలన్నారు. సర్వే చేసిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులకు సరిపోయేలా చూడాలని తెలిపారు.

### విత్తన ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి

యర్రగొండపాలెం: రైతులు విత్తన ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని దర్శి వ్యవసాయ పరిశోధన క్షేత్ర శాస్త్రవేత్త ముత్యాలనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశం భవనంలో శనివారం నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విత్తనాలు, నారు అధీకృత డీలర్ల వద్ద, లైసెన్సు కలిగిన నర్సరీల్లో మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు ముందు జాగ్రత్త చర్యగా చేను చుట్టూ జొన్న, మొక్క జొన్న రెండు, మూడు వరుసలు పోసుకోవాలని, పసుపు, నీలం రంగు అట్టలు పెట్టుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ తరగతుల్లో ఉద్యాన శాఖాధికారి పల్లకి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

### 9 మంది జూదరుల అరెస్ట్

గిద్దలూరు రూరల్: మండలంలోని సంజీవరాయుడుపేటలోని ఓ గృహంలో పేకాట ఆడుతున్న 9 మంది పేకాటరాయుళ్లను స్థానిక ఎస్సై మహేష్ తన సిబ్బంది కలిసి శనివారం అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో ఎస్సై తన సిబ్బందితో నిందితుల వద్ద రూ.147700, ఓ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు

### అక్రమ మద్యం కేసులో ఒకరి అరెస్ట్

మార్కాపురం: పట్టణంలోని విజయటాకీస్ ఏరియాలో అక్రమ మద్యం కలిగిన ఏ. రాజయ్యను అరెస్టు చేసి ఆరు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. కాగా పూలసుబ్బయ్య కాలనీలో మట్కా ఆడుతున్న ఒక మహిళను అరెస్టు చేసినట్లు చెప్పారు.

**కెనరా బ్యాంక్ Canara Bank**
ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
డి.నెం.37-1-407/12, 1అంతస్తు, భాగ్యనగర్ 2వ లైన్, ఒంగోలు-523001.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ... ఋణగ్రహీతలు: (1). మెస్సర్స్. శ్రీ సాయి గణేష్ గ్రానైట్స్, డి.నెం. 73, ... ప్రకాశం జిల్లా-523101. (2). అమర నాగయ్య, తండ్రి: గాలయ్య, డి.నెం. 22-3-98/1, నాంచారమ్మ కాలనీ, 6వ లైన్, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101. (3). తుళ్లమేని శ్యామల, భర్త: వెంకటేశ్వర్లు, ... కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101. (4). ... సోమేశ్వరరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం. 6-12... ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101. (5). ... రంగనాయకులు, తండ్రి: వి. కొండయ్య, డి.నెం.2-546, ... ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101. (6). అమర జయమ్మ, భర్త: నాగయ్య, డి.నెం. 22-3-98/1, నాంచారమ్మ కాలనీ, 6వ లైన్, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101. హామీదారు(లు): (1). ... ఆంధ్రప్రదేశ్-523101. ... (7). అమర జయమ్మ, భర్త: నాగయ్య, డి.నెం. 22-3-98/1, నాంచారమ్మ కాలనీ, 6వ లైన్, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101 వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము రూ. 64,60,773.32/- ... 07.06.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

... సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) ... 8 & 9 ప్రకారము ... 11.07.2023 తేదీన స్వాధీనపరచుకున్నారని ...

... కెనరా బ్యాంక్, సింగరాయకొండ బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 64,60,773.32/- ...

సెక్షన్ 13(8) ...

స్థిరాస్తి వివరములు:
ప్రకాశం జిల్లా, కందుకూరు (ఎస్‌ఆర్‌ఓ), ... సర్వే నెం: 73 ... 

తేది: 11-07-2023, ప్రదేశం: ఒంగోలు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్